


## వెఱ్ఱితనము

ప్రపంచంలో ఒకరిని చూసి మరొకరు వెఱ్ఱితనము అనుకోవటం సహజం. పట్టణస్థుల హడావుడి జీవితం చూసి పల్లెటూరి వాళ్ళు వెఱ్ఱితనము అని,పల్లెటూరి వారి అనారోగ్య జీవనశైలి వెఱ్ఱితనము అని పట్టణస్థులు అనుకోవటం పరిపాటి.

ఎవరికి వారే జ్ఞానులనుకొని ఇతరుల ఆశలు, ఆశయాలు, ప్రయాసలు వెఱ్ఱితనము అనుకోవటంపరిపాటి. అలాగే క్రైస్తవ్యం ఇతరులకు వెఱ్ఱితనము మనకేమె వారి వెఱ్ఱితనము అజ్ఞానమని నవ్వుకోవటానికి బదులు వారిని వాక్యం చేత జ్ఞానులుగా మార్చే ప్రయత్నం చేస్తుంటాము. ఇంతకు ఎవరి దృష్టిలో ఏది వెఱ్ఱితనమె వాక్యంలో చూద్దాం.

**మూలవాక్యము:-**

**1కొరింథీ 1:18** సిలువను గూర్చిన వార్త, నశించుచున్న వారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి.

**లోకస్థులకు క్రీస్తు పరిచారకులు వెఱ్ఱి వారిగా కనిపిస్తారు:-**

**1. దేవుని దృష్టికి లోకజ్ఞానం-వెఱ్ఱితనము:-**

1. **1కొరింథీ 1:20** జ్ఞాని యేమయ్యెను? శాస్త్రి యేమయ్యెను? ఈ లోకపు తర్కవాది యేమయ్యెను? ఈ లోక జ్ఞానమును దేవుడు వెఱ్ఱితనముగా చేసియున్నాడు గదా?
2. **1కొరింథీ 3:19** ఈ లోక జ్ఞానము దేవుని దృష్టికి వెఱ్ఱితనమే. జ్ఞానులను వారి కుయుక్తిలో ఆయన పట్టుకొనును;అందుకే వెఱ్ఱివారిని దేవుడు సేవకు ఎన్నుకున్నాడు.

కాని క్రీస్తు పరిచారకుల సాక్ష్యం ఈలాగు వుంటుంది.

**2. దేవుని నిమిత్తము వెఱ్ఱివారము:-**

**2 కొరింథీ 5:13** ఏలయనగా మేము వెఱ్ఱివారమైతిమా దేవుని నిమిత్తమే; స్వస్థబుద్ధి గలవారమైతిమా మీ నిమిత్తమే.

**2 కొరింథీ 11:23** వారు క్రీస్తు పరిచారకులా? వెఱ్ఱి వాని వలె మాటలాడుచున్నాను, నేనును మరి యెక్కువగా క్రీస్తు పరిచారకుడను. మరి విశేషముగా ప్రయాసపడితిని, మరి అనేక పర్యాయములు చెరసాలలో ఉంటిని; అపరిమితముగా దెబ్బలు తింటిని, అనేక మారులు ప్రాణపాయములలో ఉంటిని

**క్రీస్తు నిమిత్తము వెఱ్ఱివారము:-**

**1కొరింథీ 4:10** మేము క్రీస్తు నిమిత్తము వెఱ్ఱివారము, మీరు క్రీస్తు నందు బుద్ధిమంతులు; మేము బలహీనులము, మీరు బలవంతులు; మీరు ఘనులు, మేము ఘనహీనులము.

**3. క్రీస్తు అన్యజనులకు వెఱ్ఱితనముగా కనిపిస్తాడు:-**

**1 కొరింథీ 1:24** ఆయన యూదులకు ఆటంకము గాను అన్యజనులకు వెఱ్ఱితనముగాను ఉన్నాడు; గాని యూదులకేమి, గ్రీసు దేశస్థులకేమి, పిలువబడిన వానికే క్రీస్తు దేవుని శక్తియును దేవుని

జ్ఞానమునైయున్నాడు.బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు ఆయన యందు గుప్తములైయున్నాయి.

**4. ప్రకృతి సంబంధికి ఆత్మ విషయం వెఱ్ఱితనము:-1 కొరింథీ 2:14** ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మవిషయములను అంగీకరింపడు, అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి, అవి ఆత్మానుభవము చేతనే వివేచింపదగును. గనుక అతడు వాటిని గ్రహింపజాలడు.

**5. దేవుని వెఱ్ఱితనము - మనుష్యుల జ్ఞానము బలము కంటె గొప్పది:-**

**1 కొరింథీ 1:25** దేవుని వెఱ్ఱితనము మనుష్య జ్ఞానము కంటె జ్ఞానము గలది, దేవుని బలహీనత మనుష్యుల బలము కంటె బలమైనది.

**6.బుద్ధిహీనుల ముగింపు వెఱ్ఱితనము:-** ప్రసంగి 10:13

వాని నోటిమాటల ప్రారంభము బుద్ధిహీనత, వాని పలుకుల ముగింపు వెఱ్ఱితనము.

**7. దురాత్మ ననుసరించువారు వెఱ్ఱివారు :-** హెూషేయ 9:7

శిక్షా దినములు వచ్చేయున్నవి: ప్రతికార దినములు వచ్చేయున్నవి: తాము చేసిన విస్తారమైన దోషమును తాము చూపిన విశేషమైన పగను ఎరిగిన వారై తమ ప్రవక్తలు అవివేకులనియు,దురాత్మ ననుసరించువారు వెఱ్ఱివారనియు ఇశ్రాయేలువారు తెలిసికొందురు.

**8.దేవుడు సోదెగాండ్రను వెఱ్ఱివారిగా చేయును:-** యెషయా 44:25

నేనే ప్రగల్భుల ప్రవచనములను వ్యర్థము చేయు వాడను సోదెకాండ్రను వెఱ్ఱివారినిగా చేయువాడను జ్ఞానులను వెనుకకు త్రిప్పి  వారి విద్యను అవిద్యగా చేయువాడను నేనే.

**9.వెఱ్ఱితనము ఒక శిక్ష :**ద్వితి 28:28

వెఱ్ఱితనము చేతను గ్రుడ్డి తనముచేతను హృదయ విస్మయముచేతను యెహెూవా నిన్ను బాధించును.

**ముగింపు:-**

లోకము దృష్టిలో వెఱ్ఱివారు అనగా తగినంత బుద్ధి, జ్ఞానము, తెలివి, ఆలోచన, వివేకము, వివేచన లేని వారని అర్థం. సిలువను గూర్చిన వార్తను నమ్మడం, పాటించటం, ప్రచురించటం నశించుచున్న వారికి (లోకము) వెఱ్ఱితనముగా ఉన్నప్పటికి రక్షింపబడుచున్న మనకు అది దేవుని శక్తి అని గ్రహించే జ్ఞానము దేవుడు మనకందరికి దయ చేయును గాక. ఆమేన్...